## షెర్లక్ హోమ్స్ పరిశోధన

# ఎ స్టడీ ఇన్ స్కార్లెట్
# ద సైన్ ఆఫ్ ఫోర్

### సర్ ఆర్థర్ కానన్ డాయిల్







అనువాదం : కె.బి.గోపాలం

మొదటి భాగం

# ఎ స్టడీ ఇన్ స్కార్లెట్

## మిస్టర్ షెర్లక్ హోమ్స్

నేను 1878లో లండన్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ మెడిసిన్ పట్టా తీసుకున్నాను. అక్కడినుంచి, సైన్యంలో సర్జన్‌లకు నిర్దేశించిన కోర్స్ కొరకు నెట్‌లీ వెళ్లాను. అక్కడే చదువు పూర్తయింది. అయిదవ నార్తంబర్‌లాండ్ ఫ్యుజిలియర్స్ అనే పటాలంలో అసిస్టెంట్ సర్జన్‌గా నన్ను నియమించారు. ఆ సమయంలో ఆ రెజిమెంట్ భారతదేశంలో ఉంది. నేను అక్కడికి వెళ్లి చేరేలోగా రెండవ ఆఫ్ఘాన్ యుద్ధం వచ్చిపడింది. బొంబాయిలో దిగిన నాకు, పటాలం శత్రుదేశానికి బయలుదేరిందని తెలిసింది. కనుమల గుండా అది ఎంతో ముందుకు వెళ్లింది. నాలాంటి పరిస్థితిలోనే ఉన్న మరికొందరితో బాటు నేనూ బయలుదేరి క్షేమంగా కాందహార్ చేరుకోగలిగాను. అక్కడ రెజిమెంట్‌ను కనుగొన్నాను. వెంటనే కొత్తపనిలోకి ప్రవేశించాను.

అక్కడి వ్యవహారం చాలామందికి గౌరవాన్ని, పదవిలో ఉన్నతిని అందించింది. నాకు మాత్రం దురదృష్టమూ, ఆపదలు తప్ప మిగలలేదు. నన్ను బ్రిగేడ్ నుంచి తొలగించి బెర్క్‌షైర్‌కు మార్చారు. దానితో మైవాండ్ యుద్ధంలో పాలుగొన్నాను. ఆ యుద్ధం ప్రాణాంతకమయింది. అక్కడ నాకు భుజంలో ఒక బులెట్ తగిలింది. అది ఎముకను పొడిగా చేసి, రక్తనాళాన్ని తాకింది. నేను హంతకులయిన ఘాజీలకు పట్టుబడి ఉండేవాడినే. ఆ ఆర్డర్లీ, ముర్రే చూపించిన భక్తి, ధైర్యం నన్ను కాపాడాయి. అతను నన్నొక సరుకు

రవాణా గుర్రం మీద అడ్డంగా వేసి, క్షేమంగా బ్రిటిష్ లైన్స్ దాకా తెచ్చాడు.

నొప్పికీ, ఎంతోకాలంపాటు ఎదురయిన కష్టాలకు తట్టుకోలేక బలహీనపడిన నన్ను, మరెంతోమంది గాయపడిన వారితోబాటు పెషావర్‌కు తరలించారు. అక్కడ నేను పుంజుకుని వార్డులలో తిరగగలిగేంత వరకు బాగుపడ్డాను. అప్పుడప్పుడు వరండాలో ఎండలో కాగగలిగాను. భారతదేశం మనకు అందించిన ఎంటరిక్ ఫీవర్ నాకూ తాకింది. నెలల పాటు నా బతుకు అధ్వాన్నమయింది. చివరకు నేను నేనై కోలుకుంటూ ఉంటే, నా బలహీనత, బక్కచిక్కిన తీరు చూచి మెడికల్ బోర్డ్‌వారు, నన్ను ఇంగ్లండ్ పంపించడంలో ఒక్క దినం కూడా జాప్యం జరగకూడదని నిర్ణయించారు. కనుక నన్ను ఓరోంటెస్ అనే సైన్యం నౌకలో పంపించేశారు. నేను తరువాత పోర్ట్సమవుత్ జెట్టీకి చేరుకున్నాను. నా ఆరోగ్యం తిరుగులేకుండా నాశనమయింది. కానీ, తరువాతి తొమ్మిదినెలలపాటు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రయత్నంలో గడపవచ్చునని పితృసమ ప్రభుత్వంవారు శెలవిచ్చారు.





3

# లారిస్టన్ గార్డెన్ మిస్టరీ

**నా** సహచరుని సిద్ధాంతాలను ప్రయోగాత్మకంగా పరీక్షించడానికి దొరికిన అవకాశానికి నేను ఆశ్చర్యంలో పడిపోయానని ఒప్పుకుంటున్నాను. అతని విశ్లేషణశక్తి పట్ల నా గౌరవం బాగా పెరిగిపోయింది. అయినా నా మెదడులో మూలన అనుమానమేదో నక్కి ఉంది. ఇదంతా, నన్ను ఇంప్రెస్ చేయడానికి ముందే ఏర్పాటు చేసిన నాటకమేమోనని! అయితే నన్ను ఆ రకంగా మభ్యపెట్టి అతను ఏమి సంపాదించుకుంటాడన్నది మాత్రం నాకు అర్థం కాలేదు. నేనతని వేపు చూసేసరికి, అతను ఆ నోట్‌ను చదవడం పూర్తిచేసేశాడు. అతని కళ్లు ఆ మధ్య భావాలను అతని మెదడు తీరునూ ప్రతిబింబిస్తున్నాయి.

'ఏరకంగా ఆ నిర్ణయం చేయగలిగావు?' అడిగాను.

'ఏ సంగతి?' అతను పట్టనట్టు అడిగాడు.

'ఏం, అతను రిటైరయిన మెరైన్స్ సార్జెంట్ అని'

'ఇలాంటి విషయాల కొరకు నా దగ్గర టైం లేదు. అతను చటుక్కున అనేశాడు. కానీ అంతలోనే చిరునవ్వి, 'నా మొరటుతనానికి క్షమించు, నువ్వు నా ఆలోచనలకు అడ్డు తగిలావు. కానీ, అదీ మంచిదేనేమో! అతను మెరైన్ సార్జెంట్ అని నీవు గుర్తించలేకపోయావన్నమాట!'

'అసలు లేదు'

"ఈ సంగతి వివరించడం కన్నా సులభంగా తెలిసిపోయింది. రెండు, రెండు కలిపితే నాలుగవుతుందని నిరూపించమంటే, కొంత కష్టమవుతుంది. అయితే సంగతి మాత్రం గట్టిగా తెలుసు. వీధి ఆ చివర నుంచి కూడా నేను అతని చేతి మీదనున్న ఏంకర్ పచ్చబొట్టును చూడగలిగాను. అంటే సముద్రం వ్యవహారం. అతనిలో మిలటరీ తరహా ఉండనే ఉంది. పైగా ఆ చెంపల మీది వెంట్రుకలు. అంటే మెరైన్, సందేహం లేదు. అతనిలో కొంత తనమీద తనకు గౌరవం, ఆఫీసరుకుండే దర్పం కూడా ఉన్నాయి. తలను ఎత్తిపెట్టిన తీరు, చేతికర్రను కదిలించిన తీరు నీవు గమనించే ఉంటావు. స్థిరత్వం గలిగి, గౌరవనీయుడయిన, మధ్యవయసు మనిషి, ఆ ముఖం చూచిన తరువాత – అన్ని కలిసి అతను తప్పకుండా సార్జెంట్ హోదాలో పని చేశాడన్న నమ్మకం కలిగింది.'

'బ్రహ్మాండం' గట్టిగా అన్నాను.

'అంత ఏముందీ' అన్నాడు హోమ్స్. కానీ అతని తీరు చూస్తే నేను కనబరిచిన ఆశ్చర్యం ఆరాధనలతో అతనికెంతో సంతోషం కలిగిందని అనిపించింది. 'నేరగాళ్లు లేరని ఇందాకే అన్నట్టున్నాను గదూ! కానీ నేను పొరపడ్డాను లాగుంది– ఇదుగో చూడు!' అంటూ కమిషనేర్ తెచ్చిన నోట్‌ను అతను నావేపు పడవేశాడు.

'ఓహో! ఇది భయంకరం!' కాగితం వేపు చూస్తూ నేను అన్నాను.

'ఇదేదో మామూలు కేస్ కాదని అనిపిస్తున్నది'. ఒకసారి దాన్ని గట్టిగా చదివి వినిపిస్తావా?' అన్నాడతను ప్రశాంతంగా.

నేను అతనికి చదివి వినిపించిన ఉత్తరం ఇలాగుంది.

*'మైడియర్ మిస్టర్ షెర్లక్ హోమ్స్ :*

*రాత్రి బ్రిక్‌స్టన్ రోడ్‌లోని 3, లారిస్టర్ గార్డన్స్‌లో కొంత చెడ్డ*

రెండవ భాగం

# ద కంట్రీ ఆఫ్ ద సెయింట్స్

## గ్రేట్ ఆల్కలీ ప్లెయిన్

ఉత్తర అమెరికా మహాఖండం మధ్యభాగంలో తడిలేని ఎడారి ఒకటి వ్యాపించి ఉంటుంది. అది చాలాకాలం పాటు నాగరికతను ముందుకు నడపకుండా ఆపి ఉంచింది. సియెరా నెవాడా నుంచి నెబ్రాస్కా, ఉత్తరాన యెల్లోస్టోన్ నది నుంచి దక్షిణాన కొలరాడో వరకు ఉండేదంతా మనుషులు లేని మౌనప్రాంతం. ఈ ప్రాంతంలో ప్రకృతి కూడా ఒక రూపంలో కొనసాగదు. అక్కడ మంచుగప్పిన కొండలున్నాయి. అగాధమయిన లోయలూ ఉన్నాయి. వేగంగా ప్రవహించే నదులున్నాయి. అంతులేని మైదానాలూ ఉన్నాయి. మైదానాలు చలికాలంలో మంచుపరిచినట్లుంటాయి. వేసవిలో ఉప్పుతేరి మెరుస్తుంటాయి. అంతా కలిసి బీడు నేలలే, మనిషికి చోటులేని చోట్లే, అంతా కష్టాలే.

ఈ మరుకాంతారంలో మనుషుల ఆవాసాలు లేవు. మిగతా వేట ప్రాంతాలకు చేరేందుకని కొందరెవరో ఇందులో తిరుగుతూ కనబడవచ్చు. అక్కడ గుండెలు తీసినవారు మాత్రమే నడుస్తారు. తమ తీరాలకు చేరుకుంటారు. పొదల్లో రేచుకుక్కలు పొంచి ఉంటాయి. గద్దలు ఆకాశంలో ఎగురుతుంటాయి. చీకటి లోయల్లో ఎలుగుబంట్లు తిరుగుతుంటాయి. రాళ్ల మధ్యనే వాటికి దొరికిన తిండిని వెదుకుతుంటాయి. అక్కడ కనిపించే ప్రాణులంటే అవి మాత్రమే.

ఈ ప్రపంచంలో బీళ్లంటూ భయంకరంగా ఉంటే సియెరా బ్లాంకో నుంచి ఉత్తరంగా కనిపించినవాటి తరువాతనే మిగతావన్నీ. కనుచూపు మేరంతా చదును ప్రాంతమే. అక్కడక్కడ చవిటి మరకలుంటాయి. ముళ్ల పొదలూ ఉంటాయి. చూపు కనిపించే చివరి అంచున కొండల వరుసలుంటాయి. ఎగుడుదిగుడు కొండల మీద అక్కడక్కడ మంచుకప్పి ఉంటుంది. అక్కడక్కడా జీవం జాడలు, అందుకు సంబంధించిన మరే ఆనవాళ్ల కనిపించవు. నీలి ఆకాశంలో పక్షులు ఉండవు. నేల మీద కదలిక కనబడదు. అంతా నిశ్శబ్దం. ఎంత విందామనుకున్నా, అక్కడ చప్పుడుజాడ కూడా దొరకదు. నిశ్శబ్దం ఒక్కటే వినిపించేది. గుండెను దిగజార్చే నిశ్శబ్దం - అంతటా - ఎప్పుడూనూ!

అక్కడి మైదానాల్లో బతుకుజాడలు లేవు, అనుకున్నామా? అది ఒకింత పొరపాటు. సియెరా బ్లాంకో నుంచి చూస్తే ఎడారిలో ఒక కాలిబాట కనబడుతుంది. అది ఎక్కడో దూరాల్లోకి సాగుతుంది. ఎండలో అక్కడక్కడ తెల్లని వస్తువవులేవో కనబడతాయి. వాటిని పరీక్షగా చూస్తే ఆశ్చర్యం! అవి ఎముకలు! కొన్ని మొరటుగా పెద్దవి! కొన్ని మామూలురకం. మొదటివి ఎద్దుల తాలూకు. మిగతావి మనుషుల ఎముకలు. పదిహేను వందల మైళ్లదూరం దారి వెంట ఈ బతుకు గుర్తులు తప్పక కనబడతాయి.

మే మాసం నాలుగవ తేదీ, 1847 సంవత్సరంనాడు ఈ మరుభూమిని చూస్తూ ఒక ఒంటరి బాటసారి అక్కడ నిలబడి ఉన్నాడు. ఆ ప్రాంతంలో అతను జ్ఞాని, అతనే దెయ్యం లాగున్నాడు. వయసు నలభయి కావచ్చు. అరవయ్యీ కావచ్చు. చెప్పడం కష్టం. బక్కపలుచని ముఖం, మొరటుబారిన చర్మం, ఒళ్లంతా ఎముకలు కనబడుతున్నాయి. పొడుగ్గా పెరిగిన తల వెంట్రుకలు, గడ్డం దుమ్ము గొట్టుకుపోయినయి. కళ్లు లోతుకు పోయినయి. అయినా వాటిలో ఏదో మెరుపు ఉంది. ఎముకలు తేలిన చేతిలో తుపాకీ ఉంది. ఆ తుపాకీనే ఆధారంగా అతను నిలబడి ఉన్నాడు.

# ద సైన్ ఆఫ్ ఫోర్

## ద సైన్స్ ఆఫ్ డిడక్షన్



షెర్లక్ హోమ్స్ మాంటిల్‌పీస్ మీదనుంచి తన బాటిల్ తీసుకున్నాడు. మోరోకో కేసులో నుంచి సిరింజ్ తీసుకున్నాడు. తన సన్నని పొడుగాటి తెల్లనివేళ్ల సాయంతో సున్నితంగా సూదిని అమర్చాడు. ఎడమచేతి చొక్కాను సర్దుకున్నాడు. ఒక క్షణంపాటు అతని దృష్టి తన ముంజెయ్యి, మణికట్లమీద నిలిచింది. అక్కడ లెక్కలేనన్ని చుక్కలు సూదులు గుచ్చిన సాక్ష్యంగా కనిపించాయి. చివరికి అతను సూదిని గుచ్చుకున్నాడు. చిన్న పిస్టన్‌ని నొక్కి

ద్రవాన్ని ఒంట్లోకి పంపించుకున్నాడు. ఇక తాపీగా వెల్వెట్ కుట్టిన కుర్చీలోకి జేరబడి సంతృప్తిగా నిట్టూర్చాడు.

కొన్ని నెలలుగా రోజుకి మూడుసార్లుగా జరుగుతున్న ఈ తంతును నేను చూస్తూనే ఉన్నాను. అయినా సంగతి నాకు మనసుకు నచ్చలేదు. పైగా, దినదినమూ నాకది నచ్చని దృశ్యంగా మారుతున్నది. నేను ధైర్యం చేసి నిరసన తెలుపలేకపోతున్నానన్న సంగతి నాకు ప్రతి నిత్యమూ మనసులో మెదలాడుతున్నది. మళ్లీమళ్లీ ఈ సంగతి గురించి నా మనసు విప్పి చెప్పాలని నిశ్చయం చేసుకుంటూనే ఉన్నాను. కానీ మిత్రుని నిర్లక్ష్య ధోరణి, అతని వద్ద ఎవరూ స్వతంత్రం తీసుకోలేని ఒక విచిత్రమైన వ్యక్తిత్వమూ కలిసి నన్ను ఆపుతున్నాయి. అతను గొప్ప శక్తిగలవాడు. హుందాగా ఉంటాడు. అతని గొప్ప లక్షణాలను గురించి చెప్పడానికి నాకెన్నో అనుభవాలున్నాయి. వీటన్నిటి దృష్ట్యా నేను ముందుకు కదల లేకపోతున్నాను.

ఆ మధ్యాహ్నం మాత్రం, నేను భోజనంతో పుచ్చుకున్న బ్యూన్ ప్రభావమో లేక అతని ప్రవర్తన పట్ల కలిగిన తీవ్రమయిన అసంతృప్తివల్లనో, ఒక్కసారిగా ఇక ఓపిక పట్టలేనని అనిపించింది.

“ఏం పుచ్చుకున్నావు ఇవాళ, మార్ఫీనా, కొకెయినా?” అడిగాను.

అతను కళ్లను బరువుగా ఎత్తాడు. చేతిలోని పుస్తకంలోనుంచి తల ఎత్తి నా వైపు చూశాడు.

“ఇవాళ కొకెయిన్ ఏడు శాతం ద్రవం. నీవు కొంచెం పుచ్చు కుంటావా?” అన్నాడతను.

“వద్దుబాబూ, వద్దు. అఫ్ఘాన్ యుద్ధం ప్రభావం నా శరీరం మీద ఇంకా పనిచేస్తున్నది. దానిమీద ఇంకా ఎక్కువ బరువు వేయడం నావల్ల కాదు.” వెంటనే జవాబు చెప్పాను.

నా తీరు చూచి అతను నవ్వాడు. “వాట్సన్, నీవంటున్నది బహుశా



3

# సమాధానం కోసం ......

హోమ్స్ తిరిగి వచ్చే సరికి అయిదున్నర అయింది. మనిషి హుషారుగా ఉన్నాడు. అతనికి అప్పుడప్పుడూ వచ్చే డిప్రెషన్ పోయి మంచి ఉత్సాహంగా కనపడుతున్నాడు.

"ఈ వ్యవహారంలో గొప్ప రహస్యం ఏమీ లేదు. నిజాలను గమనిస్తే ఏదో ఒక్క మార్గం మాత్రమే కనపడుతున్నది." టీ కప్పు అందుకుని అందులో టీ ఒంపుకుంటూ అన్నాడు అతను.

"ఏమిటి? అప్పుడే సమాధానం పట్టేశావా?"

"అలాగంటే కొంచెం ఎక్కువ అవుతుంది. కొన్ని సూచనలు దొరికాయి అంతే. అయితే అవి బాగా బలంగా ఉన్నాయి. కొంచెం వివరాలను జోడించాలి. టైమ్స్ పత్రిక పాత సంపుటాలను పరిశీలిస్తే అప్పర్ నార్వుడ్ లోని మేజర్ షోల్టో 1882, ఏప్రిల్ 28న పోయారని తెలిసింది."

"అడ్డు వస్తున్నానని అనుకోకు. దీనితో ఏం తెలిసింది?"

"అదేమిటి? అర్థం కాలేదా? ఒకసారి నీవే చూడు. కెప్టెన్ మోర్స్టాన్ కనిపించకుండా పోయాడు. లండన్‌లో అతను వెళ్లి కలిసే వీలున్న మనిషి ఒకే ఒక్కరు, అతనే మేజర్ షోల్టో. మేజర్ షోల్టో మాత్రం అతను లండన్ వచ్చినట్టే తెలియదన్నాడు. నాలుగు సంవత్సరాల తర్వాత షోల్టో పోయాడు.

సరిగ్గా వారం రోజుల లోపల కెప్టెన్ మోర్‌స్టాన్ కూతురికి విలువగల బహుమతి అందినది. అట్లా ప్రతీ సంవత్సరమూ జరిగింది. చివరికి ప్రస్తుతం ఒక ఉత్తరం వచ్చినది. అందులో ఆమె పట్ల అన్యాయం జరిగినదని రాసి ఉంది. తండ్రి కనిపించకుండా పోవడం కన్నా గొప్ప అన్యాయం ఒక కూతురికి ఏమి ఉంటుంది? ఇక బహుమానాలు రావడం షోల్టో పోయిన వెంటనే ఎందుకు మొదలుకావాలి? షోల్టో వారసులకు రహస్యం గురించి తెలుసు. వారు దానికి ప్రాయశ్చిత్తం చేయాలనుకున్నారు. నిజాలను గమనించిన తరువాత నీకు మరేమయినా దారి తోచిందా?"

"కానీ ఎంత విచిత్రమైన ప్రాయశ్చిత్తం! ఎంత విచిత్రంగా చేస్తున్నారు! ఆరు సంవత్సరాలకు ముందే కాక ఆ ఉత్తరమేదో ఇప్పుడు ఎందుకు రాయడం? పైగా ఉత్తరంలో అమ్మాయికి న్యాయం చేకూరుస్తామని రాశారు. ఇప్పుడు కొత్తగా ఏం న్యాయం జరుగుతుంది? ఆమె తండ్రి ఇంకా బతికి ఉన్నాడని అనుకుంటే కొంచెం అతి అవుతుంది. మనకు తెలిసి ఆమెకు జరిగిన మరో అన్యాయం అంటూ ఏమీ లేదు."

"ఇందులో చిక్కులు ఉన్నాయి. బోలెడన్ని చిక్కులున్నాయి. ఈ రాత్రి మనం వెళితే విషయమంతా బయటపడుతుంది. అదుగో నాలుగు చక్రాల బండి రానే వచ్చింది. మిస్ మోర్‌స్టాన్ అందులో ఉన్నారు. నీవు సిద్ధంగా ఉన్నావా? వెంటనే వెళదాం పద. సమయం ఎక్కువగా లేదు." అన్నాడు హోమ్స్ నిరాసక్తిగా.

నేను హ్యాట్ అందుకున్నాను. చేతికర్రలలో బలమయిన దాన్ని అందుకున్నాను. హోమ్స్ మాత్రం డ్రాయర్ లాగి రివాల్వర్‌ను జేబులోకి జారవిడుచుకోవడం గమనించాను. రాత్రి చేయబోయే పని కొంచెం సీరియస్ వ్యవహారమేనని అతను అనుకుంటున్నట్లు తేలిపోయింది.

మిస్ మోర్‌స్టాన్ తలచుట్టూ ఒక ముదురురంగు క్లోక్ కప్పుకొని ఉన్నది. ఆమె ప్రశాంతమయిన ముఖం కొంచెం పాలినట్లు ఉన్నది. బయలు



# 6

# షెర్లక్ హోమ్స్ డిమాన్‌స్ట్రేషన్

షెర్లక్ హోమ్స్ ఉత్సాహంగా అరచేతులు రుద్దుకుంటూ నా వయిపు మళ్లాడు. "వాట్సన్, మనకిక అరగంట సమయం ఉంది. దాన్ని చక్కగా వాడుకుందాం. నేను చెప్పాను గదా. నా కేస్ ఇంచుమించు పూర్తి అయింది. కానీ మరీ నమ్మకంగా ఉంటే పొరపాటు జరుగుతుంది. కేస్ చాలా సింపుల్‌గా కనపడినా, అందులో మరేవో లోతులు ఉండవచ్చు" అన్నాడు అతను.

"సింపుల్‌గా కనపడుతున్నదా?" నేను గట్టిగా అడిగాను.

"మరింక ఏమిటి?" అన్నాడు అతను ఒక అనుభవజ్ఞుడయిన ప్రొఫెసర్ క్లాసులో పాఠం చెపుతున్న పద్ధతిలో. "వెళ్లి ఆ మూలన కూర్చో. లేకుంటే నీ కాలిగుర్తులు కూడా గజిబిజి చేస్తాయి. ఇక పనిలోకి దిగుతా. మొదటి ప్రశ్న అసలీ మనుషులు లోపలికి ఎలా వచ్చారు? తిరిగి ఎట్లా వెళ్లారు అని. ద్వారాన్ని రాత్రి నుంచి తెరిచింది లేదు. మరి కిటికీ సంగతి?" అతను దీపాన్ని కిటికీ దగ్గరికి తీసుకువెళ్లాడు. తనలో తానే మాట్లాడుతున్నట్టు తన పరిశీలన గురించి ఏవేవో అంటున్నాడు.

"కిటికీ లోపలినుంచి గడియ వేసి ఉంది. ఫ్రేమ్ బలంగా ఉంది. తెరిచి చూస్తే సరి. పక్కన ఒక నీటి గొట్టం కూడా లేదు. పై కప్పు అందేటంత దూరంలో లేదు. కానీ కిటికీ పక్కన ఎవరో నిలబడ్డారు. గడచినరాత్రి వాన

కురిసింది. కిటికీలో మనిషి కాలిగుర్తు ఉంది. పక్కన బురదగా ఒక గుండ్రని గుర్తు ఉంది. తరువాత అవే గుర్తులు ఫ్లోర్ మీద ఉన్నాయి. బల్ల పక్కనా అవే గుర్తులు. వాట్సన్! అంతా చక్కగా తెలిసిపోతున్నది."

నేను గుండ్రంగా పడిన ఆ బురద గుర్తులవేపు చూచాను.

"ఇది కాలిగుర్తు కాదు" అన్నాను.

"అంతకంటే చాలా విలువయినది. ఇది కర్రగుర్తు. కిటికీలో బూటు గుర్తు ఉంది చూచావా? పెద్ద బూటు అది. లోహం మడమ వెడల్పుగా ఉంది. పక్కన ఉన్నది కర్రకాలి గుర్తు."

"ఓ, కర్రకాలు మనిషి!"

"అదే. కానీ అతనితో మరొకరు కూడా ఉన్నారు. అతనికి సాయంగా మరొకరు వచ్చారు. గోడ ఎక్కగలవా, డాక్టర్?"

తెరిచిన కిటికీలోంచి నేను బయటికి చూచాను. ఇంటిలోని ఆ భాగం మీదికి వెన్నెల బాగా పడుతున్నది. నేల నుంచి మేము అరవయి అడుగుల ఎత్తున ఉన్నాము. అంటే నేను ఎక్కడ ఉంటానో గమనిస్తున్నానని అర్థం. అక్కడ నిలబడడానికి పెద్ద ఆధారం ఏదీ లేదు. ఇటుక గోడలో సందులు కూడా లేవు.

"వీలుపడేట్టు లేదు" జవాబు ఇచ్చాను.

"సాయం లేకుంటే అంతే మరి. కానీ మరొక తోడు ఉండి, పైనుంచి, ఇదుగో ఇక్కడ కనపడుతున్నదే ఈ తాటిని కిందికి వదిలాడు అనుకో. తాడు పైన గట్టిగా కట్టి ఉంటుంది. ఇక నీవు అయినా మరొక చురుకుమనిషి అయినా, కర్రకాలు ఉన్నా సరే సులభంగా పైకి పాకవచ్చు. హాయిగా పైకి ఎక్కడం, తాటిని పైకి లాగడం వెళ్లేటప్పుడు అదే పద్ధతిలో వెళ్లిపోవడం. చిన్న విషయమయినా దీన్ని నోట్ చేసుకోవాలి. అయితే, తాటిని గమనిస్తే ఒక్క సంగతిమాత్రం అర్థమవుతున్నది. మన కర్రకాలు మిత్రుడు గోడ బాగా



8

# బేకర్ స్ట్రీట్ ఇర్రెగ్యులర్స్

"ఇపుడేం చేయాలి? ఎప్పుడూ పొరపాటు చేయని టోబీ తన మంచిపేరు పోగొట్టుకున్నది" నేను అడిగాను.

"దానికి తోచింది అది చేసింది" అన్నాడు హెూమ్స్.

అక్కడి నుంచి బయలుదేరి బయటకు నడవసాగాము. "లండన్‌లో ఒక దినాన ఎంత క్రియోసోట్‌ని తరలిస్తుంటారో ఒకసారి ఆలోచించాలి. మనం దారితప్పడంలో వింత లేనేలేదు. ఈమధ్యన కర్ర పరిశ్రమలో ఆ రసాయనాన్ని బాగా వాడుతున్నారు. టోబీని తప్పుపట్టి లాభం లేదు."

"అంటే మళ్లీ మొదటికి వెళ్లాలి. అంతేకదూ."

"అంతే. అదృష్టంకొద్దీ, మరీ ఎక్కువ దూరం రాలేదు. నైట్స్ ప్లేస్ దగ్గర టోబీకి రెండు దారులు దొరికినట్టుంది. అవి రెండూ వేరువేరు దిక్కులకు వెళ్లాయి. మనం తప్పుదారి పట్టాము. ఇప్పుడు మరో దారిని వెతకాలి."

అందుకు పెద్ద కష్టమేమీ కాలేదు. తప్పుదారి పట్టినచోటికి వెళ్లగానే టోబీ కొంచెంసేపు గుండ్రంగా తిరిగింది. ఇప్పుడు మరో దారిలో పరుగు మొదలుపెట్టింది.

"ఇప్పుడు మళ్లీ రసాయనం అమ్మే చోటికి తీసుకుపోతుందేమో" అన్నాను నేను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/A+Study+In+Scarlet+The+Sign+Of+Four**

* * *